క్లుప్తంగా

నేడు కలవకూరులో గడప గడపకు మన ప్రభుత్వం

అద్దంకి: గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం మండలంలోని కలవకూరు గ్రామ ఒకటో సచివాలయ పరిధిలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, పార్టీ వివిధ విభాగాల నాయకులు, అధికారులు, వలంటీర్లు హాజరు కావాలని కోరారు.

గోశాలలో సమయం గడిపితే ప్రశాంతత


గోవులకు పండ్లు తినిపిస్తున్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి

అద్దంకి రూరల్: గోశాలలో కొంత సమయం గడిపితే మనసు ప్రశాంతంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. తిరుపతి వెళ్లి వస్తూ మార్గ మధ్యంలో రథసప్తమి సందర్భంగా శనివారం అద్దంకిలోని హరిహర గోశాలను సందర్శించారు. గోశాల నిర్వాహకుడు గోను గుంట సుబ్బారావును అభినందించారు.ఎమ్మెల్యేను గోశాల నిర్వాహకుడు దుశ్శాలువాలతో సత్కరించారు.

అపరాధ రుసుముతో ఫీజుల చెల్లింపు

అద్దంకి రూరల్: శింగరకొండ సమీపంలోని కేఆర్కే డిగ్రీ కళాశాలలోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ స్టడీ సెంటర్‌లో ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులు ట్యూషన్ ఫీజులను ఫిబ్రవరి 6వ తేదీలోపు రూ. 500 అపరాధ రుసుముతో చెల్లించుకోవచ్చని కో–ఆర్డినేటర్ కే. ప్రభుదాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ న్యాక్ గ్రేడింగ్ కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు యూజీసీ మెయిల్స్ ద్వారా ప్రశ్నావళి వస్తుందన్నారు. విద్యార్థులకు యూనివర్శిటీ అందిస్తున్న సేవల గురించి మెయిల్ ద్వారా జవాబులు పంపాలని కోరారు.

వైఎస్సార్ టీఎఫ్ డైరీ ఆవిష్కరణ

పర్చూరు: వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, ఎమ్మెల్సీ పోతుల సునీత చేతుల మీదుగా పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్యోగుల పక్షపాతి అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొజ్జా సురేష్, రాష్ట్ర కౌన్సిలర్ కేసీఎస్సీ హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి చిన్న పోతుల వెంకటేశ్వర్లు, నాయకులు షేక్ బాజీవలి, లక్ష్మీనారాయణ, షేక్ ఆదం షఫీ, పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టును సత్కరించిన చైర్మన్

చీరాల అర్బన్: చీరాలలోని సీనియర్ జర్నలిస్ట్ కోట సాయి ప్రభాకర్‌ను శనివారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో రాష్ట్ర ప్రెస్ అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు సత్కరించారు. రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అకాడెమీ ఆధ్వర్యంలో సన్మానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న సాయి ప్రభాకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సూర్యుడిని ఆరాధిస్తే అష్టైశ్వర్యాలు

● ఘనంగా రథసప్తమి వేడుకలు

యద్దనపూడి: సూర్యుడిని ఆరాధిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. సకల జగత్తుకు వెలుగునిచ్చే సూర్యభగవానుడి పుట్టిన తిథి అయిన మాఘశుద్ధ సప్తమి (రథసప్తమి) వేడుకలను శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. చింతపల్లిపాడులోని చెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, తోమాలసేవ, విశ్వక్సేనపూజ, విఖనస పుణ్యాహవచనంతో మూలవరులకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు నారాయణం శ్రీనివాసాచార్యులు ఆదిత్యాహనం నిర్వహించి సూర్యారాధన వల్ల కలిగే ప్రయోజనాలను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా భక్తులు ఆదిత్య హృదయం, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

భక్తి శ్రద్ధలతో రథసప్తమి పూజలు

వేటపాలెం: దేశాయిపేట శివారులోని బ్రహ్మోస్ ఫ్యాక్టరీ సమీపంలోని సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో రథసప్తమిని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అఖండ దీపారాధనలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు. రావూరిపేటలో శ్రీదేవి భూదేవిసమేత చెన్నకేశ స్వామి దేవస్థానంలో రథ సప్తమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి గ్రామంలో గ్రామమోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కొత్త శ్రీనివాసరావు, అనుమాలశెట్టి వెంకట సరేష్ బాబు, దోగిపర్తి వెంకట సుబ్బారావు, చలువాది రాధాకృష్ణ, శ్రీరాం గోవర్ధన్ పాల్గొన్నారు.


రావూరిపేటలో గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

బల్లికురవ: సూర్యుడ్ని ఆరాధిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధించి ఆయురారోగ్యాలు సమకూరుతాయని వేదపండితులు స్వర్ణ రాంబాబు, గూడూరి మోహనశర్మ తెలిపారు. శనివారం రథసప్తమి సందర్భంగా మండలంలో వాడవాడల ఆవుపిడకలతో పొయ్యి ఏర్పాటు చేసుకుని పొంగళ్లు పెట్టి సూర్యభగవానుడికి నివేదించారు.

చీరాల అర్బన్: రథసప్తమి సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని వీరరాఘవస్వామి దేవాలయం, పేరాల మదనగోపాలస్వామి దేవాలయం, సంతబజారులోని ఉడయవర్లు దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉడయవర్లు దేవస్థానంలో ఏడు వాహనాలపై స్వామివార్లను ఉంచి ఊరేగించారు. పాతచీరాలలోని సూర్య దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయుర్వేదం ప్రకారం కఫ రోగ, పిత్త, బుద్ధి మాంద్యాలను తొలగించే శక్తి జిల్లేడు ఆకులకు, రేగు పండ్లకు ఉంది. అందుకే రథసప్తమి రోజున జిల్లేడు ఆకులను తలపై ఉంచి తలస్నానం చేస్తే అన్ని రకాల చెడులు నశిస్తాయని భక్తుల విశ్వాసం.

తల్లిదండ్రులతో కలిసి జీవించడం అదృష్టం


కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ఆమంచి, ఎమ్మెల్సీ సునీత

● నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్

పర్చూరు: తల్లిదండ్రులతో కలిసి జీవించడం ఎంతో అదృష్టంగా భావించాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. శనివారం పర్చూరు మార్కెట్ యార్డు ఆవరణలో దిశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు జక్కిరెడ్డి సుస్మితారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్, ఎమ్మెల్సీ పోతుల సునీత పాల్గొని ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దిశా ఫౌండేషన్ అధ్యక్షురాలు జక్కిరెడ్డి సుబ్బాయమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ భూమి మీద ఉన్న మనుషులు ఎంతో తెలివైనవారన్నారు. తల్లిదండ్రులకు సపర్యలు చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లే అని చెప్పారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ తల్లిదండ్రులను చులకనగా చూడరాదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టైలరింగ్ చైర్మన్ షేక్ సుభాన్‌బీ, సినీనటి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జయశీల, మాజీ ఎఎంసీ చైర్మన్ జువ్వా శివరాంప్రసాద్, మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్, మండల కన్వీనరు కఠారి అప్పారావు, ఉపసర్పంచ్ గాదె సురేష్, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, కోట శ్రీనివాసరావు, తోకల కృష్ణమోహన్, కంచెనపల్లి రమేష్, మల్లా శ్రీనివాసరావు, ఆకుల హేమంత్, కె.రమేష్, యు.అనీల్, భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు


పొలంబడి నిర్వహిస్తున్న ఏడీఏ

స్వర్ణ(కారంచేడు): యాజమాన్య పద్ధతులు పాటించుకుంటూ వ్యవసాయం చేస్తే తక్కువ ఖర్చులతో ఎక్కువ దిగుబడులు సొంతం చేసుకోవచ్చని ఏడీఏ ఎస్ మోహనరావు అన్నారు. శనివారం ఆయన మండలంలోని కారంచేడు, ఆదిపూడి, కారంచేడు ప్రాంతాల్లో జరుగుతున్న పొలంబడి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామాల్లో వీఏఏలు, వీహెచ్ఏలు రైతులకు ఎలాంటి సేవలందిస్తున్నారు, వారికి సాగు పద్ధతులపై ఎలాంటి అవగాహనలు కల్పిస్తున్నారో దగ్గరుండి గమనించారు. ఈ ప్రాంతంలో ప్రధాన సాగులైన వరి, శనగ సాగులలో అన్నదాతలు తీసుకోవాల్సిన సాగు పద్ధలపై ఆయన రైతులకు, సిబ్బందికి అవగాహనలు కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కే శివనాగప్రసాద్, ఆర్‌బీకేల సిబ్బంది, రైతు మిత్రలు, వీహెచ్ఏలు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

కంటి సమస్యలన్నింటికీ ఒకే చోట చికిత్స


హాస్పిటల్‌లోని వైద్య విభాగాలను ప్రారంభిస్తున్న మంత్రి నాగార్జున


ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

● అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మంత్రులు

చీరాల: కంటికి సంబంధించిన అన్ని సమస్యలకు ఒకే చోట చికిత్స అందించడం శుభపరిణామమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. చీరాల మసీదు సెంటర్‌లోని అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌ను శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి మేరుగు, పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు, కంటి వైద్యులు డాక్టర్ పావులూరి సుబ్బారావులు పాల్గొన్నారు. హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కంటి వైద్య విభాగాలను ముఖ్య అతిథులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కంటి రెటీనా పరీక్షలు, చికిత్సల కొసం గుంటూరు, విజయవాడ వెళ్లేవారని, అటువంటి కార్పొరేట్ వైద్యసేవలను తక్కువ ఖర్చుతో పేదలకు అందించేందుకు చీరాలలో ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. 30 ఏళ్లఅనుభవంతో వైద్యసేవలందిస్తున్న డాక్టర్ అమృతపాణి రానున్న కాలంలో మరెంతో మంది ప్రజలకు కంటి వైద్యసేవలందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ అమృతపాణి మాట్లాడుతూ కంటికి సంబంధించిన అన్ని రకాల వైద్యసేవలు ఒకే చోటుకు తీసుకురావాలనే లక్ష్యంతో తన కుమారుడు వరికూటి భరత్ సారధ్యంలో హాస్పిటల్‌ను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ కె.బేబిరాణి, డాక్టర్ ఎస్.రవికుమార్, డాక్టర్ ఎస్.శ్వేత, గోసాల ఆశీర్వాదం, శ్రీకామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజ్, దళిత సంఘాల నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణ


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

చీరాల: చీరాల మున్సిపాలిటీ పరిధిలోని జయంతిపేటలో కారంచేడు రోడ్డు నుంచి సెయింట్ ఆన్స్ స్కూల్ వరకు ఉన్న సీసీ రోడ్డును వెడల్పు చేయడానికి అంచనా విలువ రూ.79 లక్షల పనులకు శనివారం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఆర్డీఓ సరోజిని, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ ఐసయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.


జగనన్న గోరుముద్దతో పౌష్టికాహారం

బల్లికురవ: ప్రభుత్వం జగనన్న గోరుముద్దతో అందిస్తున్న పౌష్టికాహారాన్ని విద్యార్థులు సకాలంలో సద్వియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఈవో కిరణ్ కుమార్ కోరారు. శనివారం కొణిదెన గ్రామంలో మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి చెందారు. తీపి పొంగలి, ఆకుకూర అన్నం, పప్పుచారు ఎంతో బలవర్ధకమైన ఆహారమన్నారు. ప్రతి ఒక్కరూ పాఠశాలలోనే భోజనం తినేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు సూర్య నమస్కారాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం కేబీ వెంకటేశ్వర్లు, పీఈటీ ఉదయ్‌భాస్కర్ రెడ్డి, పీఎంసీ చైర్మన్ రామాంజనేయులు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో

అద్దంకి: గర్భిణులు పోషకాహారం తీసుకోవడం వల్ల పండంటి బిడ్డకు జన్మను ఇవ్వవచ్చని ఆరోగ్య విస్తరణాధికారి నీలం రామకోటేశ్వరరావు అన్నారు. మండలంలోని గోవాడ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో గర్భిణులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ


పౌష్టికాహారం అందిస్తున్న రామానంద సరస్వతి, ఎమ్మెల్యే కరణం

చీరాల అర్బన్: వాడరేవులోని శ్రీరామనంద ట్రస్ట్ ఆర్థిక సహాయంతో చీరాల ఏరియా వైద్యశాలలో టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి దాత శ్రీస్వామి రామానంద సరస్వతి, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిలు పాల్గొని వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, గొట్టిపాటి ఎబినేజర్, కంపా అరుణ్, హాస్పిటల్ సూపరిండెంట్, డాక్టర్లు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో విద్యార్థులకు పోటీలు

వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఐఈటీఈ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు శనివారం తెలిపారు. ది ఇనిస్టిట్యూషన్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్ ఇంజినీర్స్ విద్యార్థులు టెక్‌క్రాంతి–2023 సందర్భంగా పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలలో పోటీలు నిర్వహించనట్లు తెలిపారు. కార్యక్రమంలో చాప్టర్ ఇన్‌చార్జి డీవీఎస్ సుకన్య పాల్గొన్నారు.

10 కే క్రాస్ కంట్రీ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

చీరాల అర్బన్: ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అంతర్ కళాశాలల మహిళా 10 కిలో మీటర్ల క్రాస్ కంట్రీ పోటీలను రెండు రోజులు పాటు నిర్వహించారు. పోటీలలో ఏఎన్‌యూ అనుబంధ కళాశాలల నుంచి 32 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. పోటీలను సరస్వతి నర్సింగ్‌హోం వైద్యులు పి.వెంకటేశ్వర ప్రసాద్, ప్రిన్సిపాల్ సిహెచ్ రమణమ్మ ప్రారంభించారు. పోటీల్లో బి.చెన్నలీలా (వైఏ డిగ్రీ కాలేజీ), ఎస్.రమ్యా జాయ్ (నర్సరావుపేట), డి.త్రివేణి (గుంటూరు)లు వరుసగా గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను సాధించి యూనివర్శిటీ చాంపియన్‌షిప్ సాధించారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఫిజికల్ డైరెక్టర్లు కె.స్వరూప్, సిహెచ్ సుబ్బారావు, కరుణకుమార్‌లు వ్యవహరించారు.